శీతోష్ణస్థితి - ఉష్ణ మండల ఎడారులు

భూమధ్యరేఖా మండలంలో సంవత్సరం పొడవునా వర్షపాతం కురుస్తుంది. సంవత్సరమంతా వేసవి కాలమే. శీతాకాలం ఉండదు. దీనిని 'అమేజాన్' రకపు శీతోష్ణస్థితి అంటారు. ఈ మండలంలో దట్టమైన సతత హరితారణ్యాలు పెరుగుతాయి. వీటిని 'సెల్వాలు' (Selvas) అంటారు. బ్రెజిల్‌లోని అమెజాన్ బేసిన్, ఆఫ్రికాలోని కాంగో బేసిన్‌లో ఇవి ఉన్నాయి. మహాగని, ఎబోని, రోజ్‌ఉడ్ ప్రధాన వృక్షజాతులు. ఆయనరేఖ, ఉప ఆయనరేఖా (10^0–30^0 అక్షాంశాల మధ్య) మండలాల్లోని ఖండాల పశ్చిమ భాగాలలో ఉష్ణమండల ఎడారులు ఏర్పడ్డాయి. ఇవి అధిక ఉష్ణోగ్రత, అత్యల్ప వర్షపాతాన్ని కలిగి ఉంటాయి. ఈ ఎడారులలో శుష్క శీతోష్ణస్థితిని తట్టుకొనే జెరోఫైట్ (Xerophyte) తరగతికి చెందిన పొదలు, తుప్పలు, పొట్టిగా ఉండే చెట్లు మాత్రమే పెరుగుతాయి. ఉదా : కోక్టస్.

ఉష్ణమండల ఎడారులు ఏర్పడటానికి వాటి పశ్చిమతీరాల వెంట ప్రవహించే శీతల సముద్ర ప్రవాహాలు కూడా కొంతవరకు కారణం.

- ఆయనరేఖ – ఉపఆయనరేఖ (10^0–30^0) మండలంలో ఖండాల తూర్పుతీరాల శీతోష్ణస్థితిని కరేబియన్, రుతుపవన శీతోష్ణస్థితిగా పిలుస్తారు. రుతుపవన మండలాల్లో వేసవి కాలంలోని 3–4 నెలల్లో వర్షపాతం కేంద్రీకృతమై ఉంటుంది. ఇవి ఆకురాల్చే అరణ్యాలు. టేకు, సాల్, గార్జన్ ముఖ్య వృక్ష జాతులు.
- మధ్య అక్షాంశాలలో (30^0–50^0) ఖండాల పశ్చిమ భాగాలు మధ్యధరా శీతోష్ణస్థితిని కలిగి ఉన్నాయి. ఉదా: మధ్యధరా తీరంలో ఉన్న ఫ్రాన్స్, స్పెయిన్, పోర్చుగల్, గ్రీసు, ఇటలీ, మొరాకో, అల్జీరియా, కాలిఫోర్నియా (యూఎస్ఏ), మధ్య చిలీ, కేప్ ప్రాంతం (దక్షిణాఫ్రికా) మధ్యధరా శీతోష్ణస్థితిలో వేసవి పొడిగా ఉంటుంది. వర్షాలు శీతాకాలంలో కురుస్తాయి. ఇక్కడి సమశీతోష్ణ మండల అరణ్యాలను సెలెరోఫిల్ (Scelerophyl) అరణ్యాలుగా పిలుస్తారు. ఆలివ్, ఫిగ్ ముఖ్య వృక్షజాతులు. ఈ మండలం ప్రపంచ పండ్ల తోటల మండలంగా ప్రసిద్ధి చెందింది.
- మధ్య అక్షాంశాలలో ఖండాల తూర్పు భాగాల శీతోష్ణస్థితిని చైనా రకపు శీతోష్ణస్థితిగా పిలుస్తారు. ఈ అక్షాంశాలలో ఖండాల అంతర్భాగాల్లోని పల్లపు ప్రాంతాల శీతోష్ణస్థితిని తురానియన్ శీతోష్ణస్థితిగా పిలుస్తారు.

ఉదా: వోల్గా బేసిన్, తూర్పు ఐరోపా, మధ్య యూఎస్ఏ మైదానాలు, అర్జెంటీనా మొద లైనవి.

ఈ ప్రాంతాలలో సమశీతోష్ణ మండల గడ్డి మైదానాలు పెరుగుతున్నాయి. వీటిని వివిధ పేర్లతో పిలుస్తారు.

గడ్డి మైదానం	ప్రాంతం
స్టెప్పీలు	యుక్రెయిన్, రష్యా, మధ్య ఆసియా
పుస్తాజ్‌లు	తూర్పు ఐరోపా
ప్రయిరీలు	యూఎస్ఏ, కెనడా
పంపాలు	అర్జెంటీనా
డౌన్స్	ఆస్ట్రేలియా
వెల్డ్‌లు	దక్షిణాఫ్రికా

లానోలు	ఈక్వెడార్
కాంపోలు	బ్రెజిల్

ప్రాంతాలు	ఎడారి (ఉష్ణమండల)
నైరుతి ఆసియా	అరేబియా
దక్షిణాసియా	థార్
ఉత్తర ఆఫ్రికా	సహారా (నుబియన్, లిబియన్)
దక్షిణ ఆఫ్రికా	కలహారి (నమీబియా, బొట్స్వానా)
పశ్చిమఆస్ట్రేలియా	విక్టోరియా, గ్రేట్‌శాండీ, సింప్సన్
చిలీ	అటకామా
నైరుతి యూఎస్ఏ ఉత్తర మెక్సికో	మెజావే (కాలిఫోర్నియా, నెవాడ, ఊతా, ఉత్తర మెక్సికో)

- మధ్య అక్షాంశాలలో ఖండాంతర్భాగాల్లోని పీఠభూముల ప్రాంతాల శీతోష్ణస్థితిని 'ఇరానియన్' శీతోష్ణస్థితిగా పిలుస్తారు. ఇవి శీతల ఎడారులుగా రూపొందాయి.

ఉదా: గోబి ఎడారి, పటగోనియా ఎడారి.

ఉన్నత అక్షాంశాల్లో (50^0 – 80^0) ఖండాల పశ్చిమ భాగాల శీతోష్ణస్థితిని బ్రిటిష్ తరగతికి చెందిన శీతోష్ణస్థితిగా పిలుస్తారు. ఈ శీతోష్ణస్థితిపై సముద్ర ప్రభావం అధికంగా ఉంటుంది. **ఉదా:**బ్రిటిష్ దీవులు, న్యూజిలాండ్, వాయవ్య ఐరోపా, వాయవ్య యూఎస్ఏ ఇక్కడ సమశీతోష్ణ సతత హరితారణ్యాలు పెరుగుతున్నాయి. వాయవ్య ఐరోపా ప్రాంతం ప్రపంచ పాల ఉత్పత్తి (డెయిరీయింగ్) మండలంగా ప్రసిద్ధి చెందింది. ఉన్నత అక్షాంశాల్లోని ఖండాంతర్భాగాల శీతోష్ణస్థితిని టైగా (Taiga) లేదా సైబీరియా శీతోష్ణస్థతిగా పిలుస్తారు. ఇక్కడ వార్షిక ఉష్ణోగ్రత వ్యాప్తి (Annual thermal range) గరిష్టంగా ఉంటుంది. ఈ మండలంలో కోనిఫెరస్ అరణ్యాలు పెరుగుతాయి. ధ్రువాల సమీపంలోని పల్లపు ప్రాంతాల శీతోష్ణస్థితిని టండ్రా శీతోష్ణస్థితిగా పిలుస్తారు. ఇక్కడ అత్యల్ప ఉష్ణోగ్రతలను తట్టుకొనే హెకి సోథర్మ్ తరగతికి చెందిన నిమ్నజాతి మొక్కలు మాత్రమే పెరుగుతాయి.

ఉదా: మాసెస్, ఫెర్న్, లైకేన్లు, రోడోడెండ్రన్లు మొదలైనవి.

ఉష్ణమండల ఎడారి	శీతల ప్రవాహం
సహారా	కానరీస్
కలహారి	లెంగ్యుల్లా
అటకామా	హంబోల్ట్/పెరూలియన్
మొజావే	కాలిఫోర్నియన్
పశ్చిమ ఆస్ట్రేలియా	పశ్చిమ ఆస్ట్రేలియన్

ప్రపంచంలో ప్రధాన ఆదిమ తెగలు:

ఆదిమ తెగ	దేశం
మావోరీలు	న్యూజిలాండ్
చుక్చీ, యూకూత్	సైబీరియా
ఐనీ	జపాన్
హిగ్గార్	చైనా
కిర్గిజ్	మధ్య ఆసియా
బెడోయిన్లు	సౌదీ అరేబియా
లాప్, సామీ	స్కాండినేవియా (నార్వే, ఫిన్లాండ్)
ఎస్కిమో	ఉత్తర కెనడా, ఉత్తర రష్యా, గ్రీన్‌లాండ్
హైడా, కోలా, క్రో	యూఎస్ఏ
మాయ, చోల్	మధ్య అమెరికా
యుకటాన్	మెక్సికో

బుష్‌మన్	కలహారి ఎడారి
ఎఫె, లెసే (పిగ్మీ)	కాంగో బేసిన్
మసాయి	కెన్యా, ఉగాండా
బంటూ	తూర్పు ఆఫ్రికా
హవుసా	నైజీరియా
తారెగ్	సహారా ఎడారి
ఎరిట్రియన్లు నుబియన్లు	ఈశాన్య ఆఫ్రికా
మాగరిబ్	ఉత్తర ఆఫ్రికా (అల్జీరియా, ట్యునీషియా)
జులు, హాటెన్‌టోట్	దక్షిణాఫ్రికా
కలింగ	ఫిలిప్పైన్స్
సెమాంగ్	మలేషియా
కమేర్	కంబోడియా
డాయక్, కాలిమాతాన్	ఇండోనేషియా
సయమీలు, కచిన్లు	థాయ్‌లాండ్
వెడ్డా	శ్రీలంక